ప్రజాశక్తి
గురువారం 31 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ప్రజల రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : కొద్దిపాటి వర్షాలకే మండలంలోని చెమిడిదపాడుకు సమీపంలో ఉన్న ఎలికేరు ప్రవహిస్తుండటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ ఏరుపై నేల బ్రిడ్జి కావడంతో నీరు నిల్వ ఉండటం వల్ల సత్యనారాయణ అనే వ్యక్తి ఎలికేరు లో జారిపడి గాయపడ్డారు. ఆస్పత్రులకు రూ. లక్షలు ధారపోసినా ఇప్పటి వరకు ఆయన కోలుకోలేదని గ్రామస్తులు చెబుతున్నారు. నిరంతరం నీరు ప్రవహిస్తుండటం వల్ల నీరు పాచిపట్టి ఉండటం వల్ల పాదచారులు దిగిన వెంటనే జారిపడి గాయపడుతున్నారని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించాలని చెమిడిదపాడు గ్రామస్తులు చెబుతున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న ఎలికేరు

రేపటి నుంచి ఉచిత గ్యాస్..!

-4.06 లక్షల మందికి అర్హత
-3.26 లక్షల పేదలకు గ్యాస్ కనెక్షన్లు లేవు
-ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు రేపటి నుంచి ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించి డిఎస్‌ఒ కార్యాలయం అధికారులు సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 7,33,520 మంది తెల్లరేషన్ కార్డుదారులున్నారు. ఇందులో 4.06 లక్షల మందికి మాత్రమే ఉచిత గ్యాస్ ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తెల్లరేషన్‌కార్డులున్న అందరికీ గ్యాస్ లేదు. ఒకే ఇంటిలో రెండు, మూడు కనెక్షన్లు ఉన్నాయి. దీంతో అధికారులు పరిశీలించి దీపం, ఉజ్వలతో కలిపి ప్రతి నాలుగు నెలలకు ఒక సిలెండర్, నగదు బ్యాంక్ ఖాతాల్లో వేయనున్నారు. ఇందుకోసం తెల్లరేషన్‌కార్డు, ఆధార్, గ్యాస్ కనెక్షన్, ఇతర శాఖల డేటాబేస్‌తో సరిపడే ధ్రువీకరణ పత్రాలుంటే సరిపోతుంది. రేపు జిల్లా వ్యాప్తంగా ఎంఎల్‌ఎలు దీనిని ప్రారంభించనున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ పథకం రేపటి నుంచి అమలు జరగనుంది. అధికారులు కసరత్తు పూర్తి చేశారు. ఇప్పటికే గ్యాస్ అర్హులకు ఎస్‌ఎంఎస్ సందేశం పంపినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నూతన ఇసుక, మద్యం పాలసీలు తీసుకొచ్చారు.అన్నా క్యాంటీన్లు ఏర్పాట్లు చేయడంతోపాటు, పింఛన్‌దారులకు గణనీయంగా పింఛన్ పెంచింది.అన్నా క్యాంటీన్, పింఛన్ విధానం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలెండర్లను దీపావళి కానుకగా ఇవ్వడానికి సిద్ధం చేశారు. రేపు అన్ని నియోజకవర్గాల్లో ఎంఎల్‌ఎలు దీనిని ప్రారంభించనున్నారు. ఎలాంటి నమోదు చేసుకోనవసరం లేదు. బుక్ చేసుకున్న వెంటనే అర్హులకు అందజేస్తారు. ప్రతి నాలుగు నెలలకు ఒక గ్యాస్ నగదు వినియోగదారుల ఖాతాల్లో జమచేయనున్నారు. జిల్లా వ్యాపితంగా తెల్లరేషన్‌కార్డుదారులు 7,33,520 మంది ఉన్నారు. వీరంతా బియ్యం కార్డు కలిగి రేషన్ తీసుకుంటున్నారు. ఇందులో సుమారు 4,06,522 మంది అర్హత సాధించారు. సుమారు 3,26,998 మంది నిరుపేదలకు గ్యాస్ కనెక్షన్లు లేవు. ఇప్పటికే కట్టెలపొయ్యి మీద వంట చేసుకుంటున్నారు. ఒక్కో కుటుంబంలో రెండు,మూడు కనెక్షన్లు ఉన్నాయి. వీటిని గుర్తించిన అధికారులు కుటుంబానికి ఒక్క సిలెండర్ మాత్రమే ఇవ్వనున్నారు. . అందులో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలెండర్ ఉచితంగా ఇవ్వనున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వార గ్యాస్ బుక్‌చేసుకుంటున్నారు. కొందరు నేరుగా వెళ్లి గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. 1. ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ ఉండాలి. 2. ఆధార్ నెంబర్ 3. బియ్యం కార్డు 4. ఇతర శాఖల డేటాతో సరిపోయేలా పై మూడు ఉండాలి. దీని ఆధారంగా నేరుగా సిలెండర్ వస్తుంది. సంవత్సరానికి మూడు సిలెండర్లు, అంటే నాలుగు నెలలకు ఒక సిలెండర్ ఉచితంగా ఇవ్వనున్నారు. గ్యాస్ కంపెనీ నుంచి ఎంత ధర చెల్లించి మనం సిలెండర్ తీసుకున్నామో, అంతే మొత్తం బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు.

4.06 లక్షల మందే అర్హులు..!

రాష్ట్ర ప్రభుత్వ ఉచిత సిలెండర్లకు జిల్లాలో 4.06 లక్షల మంది మాత్రమే అర్హత సాధించారు. జిల్లా వ్యాపితంగా 8,41,784 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. దీనిని హెచ్‌పిసిఎల్, ఐఒసిఎల్, బిపిసిఎల్ కంపెనీలు గ్యాస్ సరఫరా చేస్తున్నాయి. దీపం పథకం కింద 23,398, సిఎస్‌ఆర్ కింద లక్ష, ఉజ్వల 24,319 కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో అర్హత కలిగిన వారికి ఇవ్వనున్నారు. మొదటిది ఈనెల 31 నుంచి మార్చి 2025 తేదీ లోపు ఒకటి ఇస్తారు. రెండోది 2025 ఏప్రిల్ 1 నుండి జులై 31 తేదీ ఇస్తారు. మూడోది ఆగస్టు 1 నుంచి నవంబర్ 31లోపు మరొకటి ఇవ్వనున్నారు.

రాళ్లపాడు ప్రాజెక్టు

కలుషిత నీటిపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-గుడ్లూరు

రాళ్లపాడు ప్రాజెక్టు కలుషిత నీటిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య అధ్యక్షతన గుడ్లూరులోని మామిడి తోట దగ్గర ఉన్న చర్చిలో ప్రథమ సిపిఎం మండల మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ సభ్యులు ధన్యాసి పిచ్చయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ మాట్లాడుతూ 105 గ్రామాలకు తాగునీరు అందించే రాళ్లపాడు ప్రాజెక్టు నీరు కలుషితం కావడం సరైనది కాదన్నారు. వెంటనే రాళ్లపాడు ప్రాజెక్టు నీరు కలుషితం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, కార్పొరేట్లకు రాయితీలు కట్టబెడుతూ, సామాన్య మధ్యతర ప్రజలకు భారాలు వేస్తుందని మండిపడ్డారు. ఇటీవల కంపెనీకి రూ.12720 కోట్లు రుణమాఫీ చేయడం సరికాదన్నారు. బిజెపి ఒకే దేశం ఒకే భాష ఒకే సంస్కృతి ఒకే జీఎస్టీ పేరు తోటి రాష్ట్రాలకు హక్కులు లేకుండా ప్రజలను దోచుకుంటుందని ఎద్దేవా చేశారు. ధరలు విపరీతంగా పెరిగాయి, ట్రూ అప్ ఛార్జీల పేరుతోటి ఈ రాష్ట్ర ప్రభుత్వం 8114కోట్లు భారం ప్రజలపై మోపిందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 8 నుంచి 14వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలను గుర్తించి, నవంబర్ 14న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల మండల కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేపడుతున్నామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, హిందూ ఓట్ల కోసం బిజెపి పడరాని పాట్లు పడుతుంటున్నారు. జైశ్రీరామ్ పేరుతో ముందుకు వస్తుందన్నారు.ఉపాధి హామీ పథకాన్ని నిరుగారుస్తున్నారు. నూతన ఇసుక పాలసీ, మద్యం పాలసీ తీసుకువచ్చి, వారి అనుచరులకు సంపద మొత్తాన్ని కట్టబెట్టడం సరికాదన్నారు.. సిపిఎం మండల కన్వీనర్ జి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. చర్చలు అనంతరం నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

జి వెంకటేశ్వర్లు, కన్వీనర్

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం గుడ్లూరు, లింగసముద్రం ఏరియా కన్వీనింగ్ కమిటీ ఎనిమిది మందితో ఎన్నికైంది. కన్వీనర్‌గా జి. వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా ఎం.జాలయ్య, కొట్టే వెంకయ్య, గుత్తి స్టాలిన్, వడ్డినేని సిద్దయ్య, ఇరుపూరి బ్రహ్మయ్య, పొందూరి కొండ మ్మ, సుంకర విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఎం కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్‌ఏ గౌస్ సోహార్ద సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా పలు ఆరు తీర్మానాలు చేశారు. ఈ మహాసభలో సిపిఎం నాయకులు, దామా కృష్ణయ్య, పాలకీర్తి నాగేశ్వరరావు, పూసల బాలయ్య, ఆర్ మాల్యాద్రి, పొట్లూరి రామచంద్రయ్య, ఎస్.కె ఖాదర్‌బాషా, ఎం. వెంకటేశ్వర్లు కొప్పోలు నారాయణ, ఎస్డి సుభాని, జి సైమాన్, రాజేష్ పాల్గొన్నారు.

నేడు హెచ్‌ఎం వనజ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్కు

నగరంలోని శ్రీ కస్తూరిదేవి బాలికల ఉన్నత పాఠశాలో ప్రధానోపాధ్యాయురాలిగా తొమ్మిదేళ్ల సేవలందించిన టి.వనజ నేడు ఉద్యోగ విరమణ చేయనున్నారు. 1985లో గణితం అసిస్టెంట్‌గా తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించింది. 20 సంవత్సరాలు ఉద్యోగోన్నతిపై అదే పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించారు. గణిత బోధన చేసే సమయంలో పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని 96 శాతానికి పెంచారు. విధి నిర్వహణలో ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పేద బాలికల విద్యావికాశానికి తనదైన శైలిలో కృషి చేశారు. ఈ పాఠశాలలో విద్యాబుద్దులు నేర్చుకున్న అనేక మంది బాలికలు సాఫ్టవేర్ ఇంజినీర్లుగా, డాక్టర్లుగా తీర్చిదిద్దడంలో తన పాత్ర ఎనలేనిది. పాఠశాల సమయంలోనే కాకుండా విద్యార్థులకు చదువు చెప్పేందుకు అదనపు సమయాన్ని గడిపేవారు. విద్యా ర్థులను దూషిం చకుండా, బెత్తంపట్టి కొట్టకుండా కేవలం స్నేప ూర్వకంగా ఉంటూ కౌన్సెలింగ్ నిర్వహించి గణిత బోధన తనదైన శైలిలో చేశారు. విద్యాబోధన తోపాటు పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్‌లు, సెమినార్‌లు, అవగాహన కార్యక్ర మాలు సమర్ధ వంతంగా నిర్వహిం చారు. నిరుపేద విద్యార్థులకు తన స్థోమత మేరకు సొంత నిధులను ఖర్చు చేసి విద్యాబుద్దులు నేర్పించారు. ఇటువంటి ప్రధానోపాధ్యాయురాలు ఉద్యోగ విమరణ చేసి విశ్రాంత జీవితాన్ని ఆనందంగా గడపాలని తోటి అధ్యాపకులు,విద్యార్థులు కోరుతున్నారు.

హెచ్‌ఎం వనజకు మెమెంటో అందజేస్తున్న ఎస్‌పి బాలసుబ్రమణ్యం

4.6 లక్షలు ఉచిత గ్యాస్ సిలిండర్లు : కలెక్టర్

ప్రతి నాలుగు నెలలకు ఒకటి - కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం దీపం -2 పథకం కింద జిల్లాలో అర్హులైన సుమారు 4.6 లక్షల మందికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను నవంబర్ 1వ తేదీ నుంచి అందిస్తుందని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. బుధవారం ఎస్‌ఆర్ శంకరన్ హాల్లో మీడియా సమావేశంలో వివరించారు. జిల్లాలో 4లక్షల 6వేల 522 గ్యాస్ కనెక్షన్లు క్రియాశీలకంగా ఉన్నాయని వారందరికీ ఏడాదికి 3ఉచిత సిలిండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో దీపావళి నుండి 4లక్షల 6వేల 552 మందికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందిస్తు ందన్నారు. లబ్ధిదారులు ప్రతి నాలుగు నెలలకు ఒకటి పొందవచ్చన్నారు. నవంబర్ 1 నుండి మార్చి 2025 వరకు మొదటి సిలిండర్ పొందవచ్చున్నారు..ఏవైనా సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. డిఎస్‌ఒ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద

ఆలయ భూములకు వేలం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని ఉప్పలపాడులో రామలింగేశ్వర స్వామి ఆలయ భూములకు కౌలు ఖరారు నిమిత్తం వేలంపాటను పోలీస్ పహారీ మధ్య నిర్వహించారు. బుధవారం ఉప్పలపాడు గ్రామంలోని రాములవారి స్వామి దేవాలయంలో జరిగిన ఈ వేలం పాటకు గుడ్లూరు వలేటివారిపాలెం లింగసముద్రం పోలీస్ స్టేషన్లకు సంబంధించిన పోలీసులు పహారా కాశారు. గ్రామంలో సుమారు 70.28ఎకరాల భూములు ఆలయం పేరిట ఉన్నాయి. వీటిని బహిరంగ వేలం ద్వారా కౌలుకి ఇవ్వడం ఆనవాయితీ. ఇందులో భాగంగా వేలం పాట నిర్వహించగా రూ. 4,76100 హెచ్చుపాటదారులు దక్కించుకున్నట్లు ఆలయ ఇఒ పి కార్తీక్ తెలిపారు.

నారుమళ్లకు నీరు విడుదల

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లాలోని రైతులు నారుమళ్లకు గాను సోమశిల నుంచి బుధవారం 2,100 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు సోమశిల ఎస్ ఇ వెంకటరమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమశిల లో నీటి లభ్యత పుష్కలంగా ఉన్న దష్ట్యా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

సంఘటితంగా ఉద్యమించండి : సిఐటియు

ప్రజాశక్తి-ఉలవపాడు : అన్ని సంఘాల వారు సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ తెలిపారు. స్థానిక రైల్వే రోడ్డులో ఆటో వర్కర్ యూనియన్ సిఐటియు మండల సమావేశం బుధవారం నిర్వహించారు.యూనియన్ అధ్యక్షులు ఏ. రాజారావు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా నాయకులు జి.వి బి.కుమార్ పాల్గొని మాట్లాడారు. వాహనాల ఫిట్నెస్ సర్టిఫికెట్‌ను ప్రయివేటు సంస్థలకు అప్పచెప్పడం సరికాదన్నారు. యువత ఉపాధి లేక ఆటో రంగంలోకి వచ్చారని పేర్కొ న్నారు. వారికి వచ్చే సంపాదన అంతా ఆటో యజమాను లకు కిస్తీలు కట్టడానికి సరిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. వెంటనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఉపసంహరిం చుకోవాలని కోరారు. అనంతరం 2024 సంవత్సరం సభ్యత్వం క్యాంపెయిన్ ప్రారంభించారు. సిఐటియు మండల నాయకులు ఎస్.డి. జహీర్, డి.కోటేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి షేక్ సుల్తాన్, అధ్యక్షులు ప్రభాకర్, సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్‌పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జివిబి కుమార్

బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు, పొన్నలూరు పోలీసుల సమిష్టి కషి తో కావలి వెంగళరావునగర్ లో మంగళవారం కిడ్నాప్ కు గురైన పి తేజ అనే 14నెలల బాలుడిని గుర్తించారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం నాగిరెడ్డిపాలెం వద్ద పొన్నలూరు ఎస్ఐ అనూక్ కనిగిరి వైపు నుంచి కందుకూరు కారులో తీసుకుని వస్తున్న బాలుడను గుర్తించి అదుపులోకి తీసు కున్నారు.కిడ్నాప్‌నకు గురైన బాలుడను తీసుకొస్తున్న మహిళను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించారు. కావలి డి.ఎస్.పి ఆధ్వర్యంలో కందుకూరు డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం ,సి వెంకటేశ్వరరావు సూచనతో ఎప్పటి కప్పుడు కిడ్నాప్ అయిన బాలుడి తేజను కందుకూరు రూరల్ ఎస్ఐ మహేంద్ర నాయక్, ఎస్ఐ రమణయ్య, పొన్నలూరు ఎస్ఐ అనుకు తెలియజేస్తూ వీరందరి సమిష్టి కషితో నాగిరెడ్డిపాలెం వద్ద పొన్నలూరు ఎస్ఐ అనుక్ వారి సిబ్బందితో బాలుడిని కిడ్నాప్ చేసిన మహిళను పట్టుకున్నారు. ఆ బాలుడును, కిడ్నాప్ చేసిన మహిళను కావలి రెండవ పట్టణ పోలీస్ వారికి అప్పగించారు. దీంతో కథ సుఖాంతమైంది.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి -నెల్లూరు

పర్యావరణ పరిరక్షణకు యువకుడు నడుంబిగించాల్సిన ఆవశ్యకత ఉన్నదని నగర కమిషనర్ సూర్యతేజ పిలుపు నిచ్చారు. బుధవారం నెహ్రూ యువ కేంద్ర, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వి.ఎస్.యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్, నెల్లూరు నర్సింగ్ స్కూల్, జిజిహెచ్ సంయుక్త ఆధ్వర్యంలో జిజిహెచ్ ఆవరణంలో దివాలి విత్ మై భారత్ కార్యక్రమం నిర్వహించారు

సమన్వ కమిటీ సమావేశానికి 'ఇంటూరి' హాజరు

ప్రజాశక్తి-కందుకూరు :ఒంగోలు పార్లమెంటరీ టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఒంగోలు పట్టణం భాగ్యనగర్‌లో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి సమన్వయ కమిటీ సమావేశంలో ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , మంత్రి డోలా శ్రీ బాల వీరాం జనేయ స్వామిలు ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, ముఖ్య నేతలతో కలిసి నిర్రవహించారు. శాసనసభ్యులు ఇంటూరి పాల్గొన్నారు.

శనగ రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కొండముడుసుపాలెం, కంచరగుంట గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది బుధవారం నిర్వహించారు. వి రాము మాట్లాడుతూ మాట్లాడారు.

'ఉపాధి' పనులపై సమీక్ష

ప్రజాశక్తి -సైదాపురం :మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులపై ఎంపిడిఒ సమీక్ష నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ సమీక్షలో ఆ పథకం కింద మంజూరైన గహాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులను లబ్ధిదారుల ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం జాబ్ కార్డులు, తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎపిఒ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - కందుకూరు : చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని కందుకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కోటపాటి జనార్ధనరావు పేర్కొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వెలుగుల పండుగగా దీపావళి తెలుగు ప్రజల జీవితాలలో వేల కాంతులు నింపాలన్నారు. కోటపాటి జనార్ధన్‌రావు ఆకాంక్షించారు.

కోటపాటి జనార్ధన్‌రావు

బియ్యం ఎగుమతులకు అవకాశం కల్పించాలి

నెల్లూరు :కష్ణపట్నం పోర్టు కంటైనర్ ద్వారా బియ్యం ఎగుమతులు చేసేందుకు అదాని పోర్టు యాజమాన్యం అవకాశం కల్పించాలని జిల్లా రైస్ బిల్డింగ్ ఇండస్ట్రీ వ్యాపారస్తులు కోరారు. జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో జిల్లా రైస్ బిల్డింగ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేలమూరి రంగయ్య నాయుడు, మునగ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

ఉలవపాడు : శ్రీసాయి పాఠశాలలో విద్యార్థులకు ఉచిత భారీ కంటి వైద్య శిబిరాన్ని మోడరన్ ఐ కేర్ హాస్పిటల్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న విద్యార్థుల గురించి తల్లిదండ్రులకు వివరించారు. కరస్పాండెంట్ సెక్రటరీ వెంకట శేషమ్మ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నెల్లూరు :పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఉషా కిరణ్ పిలుపు నిచ్చారు. బుధవారం కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో పరిశుభ్రత డ్రైవ్ సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్.(సిజిఎస్‌టి) ఆద్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఉషా కిరణ్ ఐ ఆర్ ఎస్ ,20 వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు హాజరైయ్యారు. హెచ్‌ఎం ఎం భాస్కర్ రావు సూపరింటెండెంట్లు శ్రీనివాసులు, జైనేంద్ర ఉన్నారు.

కంటైనర్ టెర్మినల్‌కు అనుకూలమా.. వ్యతిరేకమా..?

కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :తమిళనాడు రాష్ట్రానికి తరలించిన కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టర్మినల్ ను జిల్లాకు తీసుకొచ్చేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం అనుకూలమా.. వ్యతిరేకమా అన్న సందేహం ప్రజల్లో కలుగుతుందని, ఈ సందేహానికి రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టర్మినల్ పోరాట కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. అదాని యాజమాన్యం సిఎం నారా చంద్రబాబునాయుడుతో నిర్వహించిన సమావేశంలో కృష్ణపట్నం పోర్టు అభివృద్ధికి అదనంగా భూములు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం, భూమిని కేటాయించే అంశంపై సుముఖత వ్యక్తం చేసినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలపై ఈ కమిటీ నాయకులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కంటైనర్ టెర్మినల్ జిల్లా నుంచి మరోప్రాంతానికి తరలించడం వల్ల కలిగే నష్టంపై ఇప్పటికే వామపక్ష పార్టీలు దశల వారీగా ఆందోళన చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అయినా టిడిపి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ఆలోచన చేయకుండా అధనంగా భూమిని కేటాయించేందుకు సిద్ధపడటం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై డ్యూయల్ రోల్ పోషించకుండా ప్రజల పక్షాన నిలిచి కంటైనర్ టర్మినల్ సాధన కోసం ప్రభుత్వం కలిసి రావాలన్నారు. న్యూ డెమోక్రసీ నాయకులు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటైనర్ టర్మినల్‌ను మరో ప్రాంతానికి తరలించడాన్ని నివారిం చకుండా, మరో మూడు వేల ఎకరాల భూమి కావాలని అడగటం, అందుకు ప్రభుత్వం సుముఖ వ్యక్తం చేయడం మంచిది కాదన్నారు. వాస్తవానికి ఉపాధి రహిత అభివృద్ధి మానవాళికి మంచిది కాదని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు హర్షించరన్నారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టర్మినల్ పోరాట కమిటి నాయకులు గోగుల శ్రీనివాసలు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ప్రతినిధులతో సమావేశం కావడాన్ని పరిశీలిస్తే ఏపిలో ఉన్న వనరులన్నింటినీ అధానికి కట్టబెట్టే ప్రయత్నంచేస్తున్నట్లుగా ఉందన్నారు. ఈ సమస్యపై స్థానిక ఎంఎల్‌ఎ అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ అధాని యాజమాన్య ప్రతినిధులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తావిం చకపోవడం శోచనీయమన్నారు.కంటైనర్ టర్మినల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి తీసుకున్న భూమిని ఏమి చేశారో ప్రజలకు తెలియజేయాలని ప్రశ్నించారు. దీనిపై అధాని యాజమాన్యం ప్రజలకు సమాదానం చెప్పి అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు భూ కేటాయింపుపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కె.పెంచలనర్సయ్య, మహిళా నాయకురాలు ఎస్‌కె రెహానాబేగం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

మంత్రులు ఆనం, నారాయణ దీపావళి శుభాకాంక్షలు - పలుచోట్ల ముందస్తు వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఆనం రామనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని మంత్రి ఆకాంక్షించారు దీపావళి దివ్యకాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.

కలెక్టర్ ఆనంద్ దీపావళి శుభాకాంక్షలు

చీకట్లను తొలగించి వెలుగులు నింపే దీపావళి అంటే విజయానికి ప్రతీక అని, జిల్లా ప్రజలందరి జీవితాలలో దీపావళి సరికొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ ఆనంద్ ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వి.విజయన్ కూడా శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్లో మంగళవారం ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను వి. షాలిని రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా చేసుకునే పండుగని అందరి ఇళ్లలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ' ఇంటూరి, బుర్రా

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఇంట్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబంలో దీపావళి వెలుగులు విరాజిల్లాలని ఆకాంక్షించారు.

అవెన్యూ సీనియర్ సెకండరీ స్కూల్లో..

ప్రశాంతి నగర్, బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్లో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీపావళి ప్రాముఖ్యత గురించి అవెన్యూ సీనియర్ సెకండరీ స్కూల్ ఛైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు, కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్వేత సంధ్య, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు ప్రసంగించారు.ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

అవెన్యూ పాఠశాలలో..

ఓవెల్ మోడ్రన్ స్కూల్లో..

ఓవెల్ మోడ్రన్ స్కూల్లో..

నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్ వద్దనున్న ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో ముందస్తుగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల ఛైర్మన్ ఆర్ వేణు, సిఇఒ ప్రమీల, జిఎం మహదేవ్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ శర్మ దీపావళి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన మట్టి ప్రమిదలు, రంగు రంగు ముగ్గులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హై స్కూల్ ఇన్చార్జి మల్లికార్జున, ప్రైమరీ ఇంచార్జ్ రమాదేవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుప్రజ,ఎ.జి.యం. సునీల్ ,పి.ఈ.టి వెంకటేష్ పాల్గొన్నారు.

దీపావళి ప్రజలందరూ కలిసి చేసుకొని పండుగ..చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ప్రతేడాది చిన్న, పెద్ద, పేద, ధనిక తేడా లేకుండా జరుపుకునే ఈ పండుగ అందరికీ ఆనందాన్ని నింపుతోంది. టపాసులు పేల్చి అందరూ ఉత్సాహ పడతారు. దీనిని కొందరు వ్యాపారులు బిజినెస్‌గా మార్చుకుంటున్నారు. ప్రతేడాది ప్రభుత్వం అగ్ని ప్రమాదాలకు తావులేకుండా ఒక్కప్రాంతంలో షాపులు ఏర్పాటు చేసి, అక్కడ నిబంధనలు పాటించేవారు. ఈ ఏడాది అందుకు భిన్నంగా సాగుతోంది. అధికారుల అనుమతి లేకపోయినా, అధికారపార్టీ నేతల హామీలతో విచ్చల విడిగా టపాసుల అంగళ్లు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాపితంగా 310 షాపులకు అనుమతిచ్చారు. అనధికారికంగా విచ్చలవిడిగా జనావాసాలు, రోడ్డుకడ్డంగా, ఎక్కడపడితే అక్కడ పెట్టారు. ఏడాది ఆదాయం ఒక్కరోజులో 30 శాతం ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్నారు.

నిప్పుతో చెలగాటం..!

-నిబంధనలతో చెడుగుడు
-జనావాసాలు, రోడ్డుకడ్డంగా షాపులు
-అధికారిక షాపులు 310, అనధికారం లెక్కలేనన్ని
నో బిల్..నో జిఎస్‌టి

ప్రజాశక్త-నెల్లూరు ప్రతినిధి

దీపావళి పండుగ సామాన్యులను టపాసులకు దూరం చేస్తుంది. ఇళ్లల్లో దీపాలు పెట్టుకొని మహిళలు పండుగ చేసుకుంటారు. చిన్న, పెద్ద టపాసులు పేల్చి ఆనందపడుతారు. రోజు రోజుకు టపాసుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండడంలేదు. టపాసులు జాగ్రత్తగా పేల్చడంతోపాటు, అంగళ్లు అంత్యత జాగ్రత్తలు పాటించాలి. నెల్లూరు నగరంలో గతంలో సుందరయ్య నగర్ పొర్లు కట్ట వద్ద ఒక దుకాణంలో పేలుడు సంభవించి సుమారు 14 మంది మృతి చెందారు. ఇటీవల వరుస సంఘటనలు జరిగాయి. ఇలాంటి పరిస్థితుల్లో షాపుల ఏర్పాటు, గోదాములు అత్యంత జాగ్రత్త తీసుకోవాల్సి ఉంది. నెల్లూరు నగరంలోని వివిధ గ్రౌండ్స్‌ల్లో షాపులు ఏర్పాటుచేసి, అక్కడ వాటర్ ట్యాంకులు, డ్రమ్ములు, ఇసుక, అగ్నిమాపక సిబ్బంది ఇలా అనేక జాగ్రత్తలు తీసుకునేవారు. ప్రస్తుతం జిల్లా వ్యాపితంగా 310 షాపులకు అధికారికంగా రెవెన్యూ అధికారులు అనుమతిచ్చారు. నెల్లూరు నగరంలో విఆర్‌సి మైదానంలో 46, ఆర్ఎస్ఆర్‌లో 28, వైఎంసిలో 19, ఎస్‌విజిఎస్‌లో 20, సర్వోదయలో 10 మొత్తం 123 షాపులకు అనుమతిచ్చారు. అగ్నిమాపక, పోలీసు అధికారులు ఎన్‌ఒసి సర్టిఫికెట్ ఇస్తే దాని ఆధారంగా ఆర్‌డిఒలు అనుమతిస్తారు. అధికారిక లెక్కల ప్రకారం జిల్లా వ్యాపితంగా 310 షాపులకు అనుమతిచ్చారు. నెల్లూరు రూరల్ 188, కావలిలో 52, ఆత్మకూరులో 45, కందుకూరులో 37 షాపులకు మాత్రమే అధికారులు అనుమతిచ్చినట్లు తెలుస్తోంది. ఇక్కడ కొంత నిబంధణలు పాటిస్తున్నారు.

అన్నమాటే..అధికారపత్రం..!

టపాసుల అంగళ్లు ఏర్పాటు చేసుకోడానికి అనేక నిబంధనలున్నాయి. అధికారుల అనుమతులు కావాల్సి ఉంటుంది. దీనిని పక్కనపెట్టి అధికారపార్టీనేతల చెప్పారు. అదే మాకు అనుమతి అన్నట్లుగా కొందరు వ్యవహరిస్తున్నారు. నెల్లూరు నగరం పరిధిలో జనావాసాల మధ్య విచ్చల విడిగా ఏర్పాటు చేశారు.. కొందరు రోడ్డుకు అడ్డంగాను, మరికొందరు ప్రభుత్వ స్థలాల్లో షాపులు ఏర్పాటు చేశారు. నగరంలోని మినీబైపాస్‌రోడ్డు, చిల్డ్రన్‌పార్కుతోపాటు అన్ని చోట్ల అడ్డదిడ్డంగా షాపులు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే అక్కడ కనీస ప్రమాద నివారణ చర్యలు తీసుకోవడం లేదు. నీళ్ల, ఇసుక, వంటి జాగ్రత్తలు పాటించడం లేదు. ప్రతి చిన్న విషయానికి జిఎస్‌టిలు వసూళ్ల,చేసే అధికారులు , కనీసం బిల్లులు లేవు. జిఎస్‌టి లేదు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారు. ఏమీ జరగనప్పుడు అంతా బాగున్నా రేపు ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులో తెలియని పరిస్థితి. షాపు యజమానులు ధరలు భారీగా పెంచి అమ్మ కాలు చేస్తున్నారు. ఏడాది సంపాదన ఒక్క రోజునే అన్నట్లు యజమానుల పరిస్థితి ఉంది.

చిల్డ్రన్ పార్కు సమీపంలో జనావాసాల మధ్య ఉన్న క్రాకర్స్ షాపు

మరుగుదొడ్లు లేక ఇక్కట్లు..

- అవస్థల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికులకు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులతో పాటు స్థానిక మహిళా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లూరు - ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. మండలం చుట్టుపక్కల గ్రామాలు, మండల కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలు అభివృద్ధి చెందుతున్నాయి. కానీ దుకాణాలలో వస్తువులు కొనుగోలుకు వచ్చిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మూత్ర విసర్జన చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు రాత్రి పగలు కర్నూలు అనంతపురం గుంతకల్లు కడప జిల్లాల నుండి నెల్లూరు మద్రాస్‌కు ప్రత్యేకంగా బస్సులు వస్తుంటాయి. ఆ సమయంలో బస్టాండ్ కూడలిలో బస్సులు నిలిపినప్పుడు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు మూత్ర మల విసర్జన చేయాలంటే మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరు వ్యాపారాలు చేసే మహిళలు ప్రయాణికులు అధికారులకు చెప్పిన చలనం లేదు. పాలకులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తే గ్రామ పంచాయతీ మరుగుదొడ్ల పరిరక్షణ పరిశుభ్రత బాధ్యత తీసుకుంటూ ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తుందన్నారు.

మరుగుదొడ్లు లేని మర్రిపాడు బస్టాండ్ సెంటర్

రియల్ ఆగడాలు అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-కావలి

బోగోలు మండలంలో రియల్ ఎస్టేట్ యజమానుల ఆగడాలు అరికట్టాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి విన్నవించారు. ఎస్‌సి ఎస్‌టి కాలనీల చుట్టూ రియల్ ఎస్టేట్ యజమానులు వల్ల అనేక ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. బుధవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ను దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి వినతిపత్రాన్ని అందజేశారు. రియల్ ఎస్టేట్‌దారులకు రెవెన్యూ యంత్రాంగం కొమ్ముకాస్తున్నారన్నారు. కోవూరుపల్లి చెరువు భూముల్లో కూడా రియల్ ఎస్టేట్ యజమానులు భూములను ఆక్రమించారన్నారు. ఏడు ఎకరాలు చెరువు భూమిలో కూడా రియల్ ఎస్టేట్ యజమానులుఆక్రమించి ఉన్నారన్నారు. రెవెన్యూ అధికారులు వారికి అండగా ఉన్నారని తెలిపారు. ఎస్‌సి ఎస్‌టి కాలనీ చుట్టూ రియల్ ఎస్టేట్ యజమానులు ఆయా కాలనీలకు దారి లేకుండా చేస్తున్నారని ఆయన విన్నవించారు. తక్షణమే పరిశీలించి విచారణ జరిపించాలని ఆయన కోరారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ మల్లి

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎపిఆర్ బాలికల పాఠశాలలో అర్బన్ పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ అస్మా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు జలుబు, దగ్గు, కడుపునొప్పి, చిరు వ్యాధులకు చికిత్స అందించారు. అనంతరం విషజ్వరాలపై, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం వసతి గృహాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు తాజా ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులు మున్సిపల్ నీళ్లు కానీ, మినరల్ వాటర్ కానీ తాగాలని తెలిపారు. ఎంపిహెచ్ఇఒ ఎస్.సుధాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ కామేశ్వరీ, ఆశాలు విజయలక్ష్మి, ధనలక్ష్మి, తదితరులున్నారు.

ఎ.వి.రమణమూర్తికి సత్కారం

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం కొత్తసత్రం జిల్లా పరిషత్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) మాస్టర్ ఎ.వెంకట రమణమూర్తికి బుధవారం ఘనంగా ఉద్యోగ విరమణ సత్కారం చేశారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ఎంఇఒ-2 సిహెచ్.వెంకటసుబ్బయ్య, విశ్రాంత ఎంఇఒ సత్యనారాయణ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, గ్రామకాపులు, గ్రామపెద్దలు, వివిధ మండలాల్లో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రమణమూర్తి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

తల్లిదండ్రుల చెంతకు కిడ్నాప్ బాలుడు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని వెంగళరావునగర్‌లో కిడ్నాప్‌కు గురైన బాలుని తల్లిదండ్రులకు పోలీసులకు అప్పజెప్పిన వైనం బుధవారం ఆలస్యంగా తెలియవచ్చింది. వివరాలిలా ఉన్నాయి. మంగళవారం కావలి పట్టణం వెంగళరావు నగర్‌లో ఉయ్యాలలో నిద్రిస్తున్న పల్లపును ఎవరో అపహరించుకుని పోయారని టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీస్ సాయంత్రానికి కలిగిరి మండలం పొన్నవోలు బాలుడిని అపహరించుకుని పోతున్న ఓ మహిళను అరెస్ట్ చేసి, కిడ్నాప్ అయిన బాలుడిని కావలి డి.ఎస్.పి. శ్రీధర్ చేతుల మీదుగా అందుకున్న తల్లిదండ్రులకు బుధవారం అందజేశారు. కావలి పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-సంగం : సంగం పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో బుధవారం భాగంగా సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, నోవా బ్లడ్ బ్యాంక్ చైర్మన్ భాస్కర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు, యువకులు, స్థానికులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. పలువురిని సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వేణుగోపాల్ మాట్లాడుతూ రక్తదానం చేసే వాళ్ళందరూ హీరోలని.. ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ఆదుకోవాలని కోరారు. రక్తదానం చేయడం గొప్ప కార్యక్రమమని తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్‌పేట, చేజర్ల ఎస్ఐలు సైదులు, ప్రభాకర్, టిడిపి నాయకులు పట్వారి, షేక్ బాబు, జనసేన నాయకులు భాస్కర్, అనిల్, ప్రయివేట్ కళాశాల కరస్పాండెంట్ మధరాభాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 6, 12వ వార్డులో బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యకర్తలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. వాట్సప్, టెలిగ్రామ్, ఆన్‌లైన్‌లో టిడిపి సభ్యత్వం పొందవచ్చని, అదేవిధంగా రెన్యూవల్ చేసుకోవచ్చన్నారు. రూ.100తో సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు రూ.5లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. అలాగే టిడిపి సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10వేలు అందించనున్నారని తెలిపారు. దాంతోపాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, ఆత్మకూరు టిడిపి నాయకులు గొల్ల గుండాల బుజ్జిరెడ్డి, పరిటాల గురవయ్య, మాజీ వార్డు కౌన్సిలర్ గొర్రెపాటి నాగభూషణమ్మ, 18వ వార్డు కౌన్సిలర్ గంధర్ల వేణు, 2వ వార్డు కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి శేషయ్య, వెంటా శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

టపాసుల దుకాణాల్లో పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : సీతారామపురంలోని 5 బాణసంచా దుకాణాలను ఉదయగిరి రక్షణ అగ్నిమాపకాధికారి వెంకట్రావు తనిఖీ చేశారు. దీపావళి నేపథ్యంలో బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణ సంచా దుకాణాలలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాటికి సంబంధించిన రక్షణ పరికరాలను ఇసుక నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిప్పు పుట్టించు వస్తువులను బాణసంచా దుకాణం దరికి చేరనీయకూడదన్నారు. అందుకు సంబంధించి వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వినియోగ దారులకు సరసమైన ధరలకే బాణసంచా మందులను విక్రయించాలన్నారు. ప్రజలు బాణసంచా వినియోగానికి దూరంగా ఉండి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్రమాదాలు జరిగినట్లయితే 112 నెంబర్‌కు ఫోన్ సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శివప్రకాష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణ పరిధిలోని దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాలను గౌడౌన్లను ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణదారులకు పలు సూచనలు చేశారు. దుకాణదారులు తమ లైసెన్సును తప్పనిసరిగా కలిగి ఉండాలని, అగ్నిమాపక సిబ్బంది సూచనలు తప్పక పాటించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో లైసెన్సు కలిగిన వారు మాత్రమే ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాణసంచా విక్రయాలు చేయాలని బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అక్రమంగా బాణసంచా తయారీ, సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి ఆదేశించారని తెలిపారు. ఈ క్రమంలో విక్రయాలు చేసే వారు ప్రత్యేక నిమిత్తం ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార ప్రాంతాల్లో లేదా అనుమతులు లేకుండా విక్రయాలు జరిపిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాశక్తి-సంగం : టపాసుల దుకాణాలను సిఐ వేమారెడ్డి, తహశీల్దార్ సంధ్య, ఎస్ఐ రాజేష్ పరిశీలించారు. దుకాణాల వద్ద యజమానులు నియమ నిబంధనలను పాటించారా.. లేదా.. అని పరిశీలించారు. తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని, నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. దుకాణాల వద్ద లైసెన్సులను పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫైర్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

బాధితురాలిని పరామర్శిస్తున్న కెవిపిఎస్ నాయకులు

బాధితురాలికి కెవిపిఎస్ పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అనంతసాగరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలికను అదే మండలం లింగంగుంట గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వివాహితుడు పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేయడంతో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు ప్రయత్నించి ఆత్మకూరు ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆమెను కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిందితుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ బాలికకు అట్రాసిటీ చట్టం కింద రావాల్సిన రాయితీలను ఇప్పించాలని ఆమె టిసి ఇచ్చి పంపించిన కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే ఆ విద్యార్థినిని కాలేజీలో చేర్చుకోవాలని, ఉపాధి లేకుండా ఉన్న వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పరామర్శించిన వారిలో సిపిఎం నాయకులు గంటా లక్ష్మీపతి, కొప్పాల డేవిడ్ ఉన్నారు.

కమిషనర్‌కు ఆర్‌టిసి డిఎం అభినందనలు

ప్రజాశక్తి-కావలి

ప్రధాన మంత్రి స్వనిధి లోన్స్ ఇప్పించడంలో బెస్ట్ పెరఫార్మెన్స్ అవార్డును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ద్వారా పొందిన కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్ కుమార్‌ను కావలి ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరు శ్రీని వాసులు అభినందించారు. బుధవారం కావలి పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్‌కు పూలబొకే అందించి, అభినందనలు తెలిపిన అనంతరం డి.ఎం.రాపూరు శ్రీనివాసులు మాట్లాడారు. శ్రావణ్ కుమార్‌కు వచ్చిన అవార్డు పట్టణంలోని మిగతా అన్నిశాఖల అధికారులకు స్ఫూర్తిని, ప్రేరణను కలిగిస్తుందనడంలో సందేహం లేదన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఐకానిక్ ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-కావలి

విజ్ఞానాన్ని, విజ్ఞాన సంపదను పెంచుకునే (ఐకానిక్) ప్రదేశాన్ని కావలి పట్టణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్రదేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి రామ నారాయణ రెడ్డి కావలిలోని సెల్ఫీ పాయింట్‌ను స్థానిక ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డితో కలిసి సందర్శించారు. కావలికి విచ్చేసిన మంత్రికి కావలి ఎంఎల్ఎ, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. సెల్ఫీ పాయింట్‌లోని మహనీయుల విగ్రహాలను, "ఐ లవ్ కావలి" చిహ్నాన్ని చూసి మంత్రి హర్షం వ్యక్తం చేశారు. సరదాగా అందరితో కలిసి స్థానిక ఎంఎల్ఎ, మంత్రి సెల్ఫీలు దిగి అందరినీ అలరించారు. 100 అడుగుల ఎత్తులోని జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ "ఐ లవ్ కావలి" అనే నూతన ఒరవడిని సృష్టించి, కావలి వాసుల మనోభావాలకు అద్దం పట్టేలా ఒక నూతన అనుభూతిని కలిగేవిధంగా ఈ రోజు ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జలదంకి మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నిక కావడానికి నేను ఎంతో కృషి చేశానని తెలిపారు. నాడు రాజకీయరంగ ప్రవేశం చేసిన క్రిష్ణారెడ్డి ఈనాడు వ్యాపారవేత్తగా ఎదిగి, ప్రజాస్వామ్య వ్యవస్థలో తన ఉనికిని కాపాడుకుంటూ, ఇవాళ శాసన సభ్యుడిగా ఎదిగారన్నారు. ఈ రోజు తాను క్రిష్ణారెడ్డితో రావడం అనేది ఎంతో అపురూపమైంద న్నారు. సెల్ఫీ పాయింట్‌ను "ఐ లవ్ కావలి క్రిష్ణారెడ్డి" అని పిలిస్తే బాగుంటుందన్నారు. కేవలం జాతీయ జెండాను పెట్టడమే కాకుండా మహనీయుల విగ్రహాలు పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్‌టి రామారావు దగ్గర నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు అందరి రాజకీయ నాయకులు, మహాత్మాగాంధీ మొదలు మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వరకు ఏర్పాటు చేసి, ఒక విజ్ఞాన కేంద్రంగా చేశారని కొనియాడారు. ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆలోచనా విధానం అద్భుతమని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తి కొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, బీద గిరిధర్, శింగంశెట్టి పద్మావతి శ్రీదేవి, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, జనసేన కావలి ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య, బిజెపి నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, సివిసి సత్యం, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, అమరా వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు ఎస్ఐ కె.శ్రీనివాస రావు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు చెడు వ్యసనాలను వాటిబారిన పడితే జీవితంలో కోలుకోలేరని తాత్కాలిక సంతోషం కోసం వాటిని సేవించడం అలవాటు చేసుకొని డ్రగ్స్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కష్టపడి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా వేధింపులపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితులు తెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్, లోన్ యాప్స్ బెట్టింగ్ యాప్స్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత్ యాదవ్, కళాశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు

పారిశుధ్య మెరుగునకు చర్యలు

ప్రజాశక్తి -వరికుంటపాడు

మండలంలోని కాంచెరువు పంచాయతీలో పారిశుధ్య మెరుగునకు చర్యలు చేపట్టినట్టు ఇఒపిఆర్‌డి నాగూర్‌వల్లి తెలిపారు. బుధవారం ఆయన పరిశీలించి విధుల్లో చెత్తచదారం తొలగించి బ్లీసింగ్ చలించారు. అలాగే గువ్వాడి ఎస్‌సి కాలనీలో రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించాలని పంచాయతీ కార్యదర్శి మౌలాలికి సూచించారు.

టపాసులు నిల్వ ఉంటే చర్యలు

ప్రజాశక్తి -వరికుంటపాడు

మండలంలో టపాసులు అక్రమంగా నిల్వ ఉంచితే చట్ట వ్యతిరేకంగా టపాసులు విక్రయించిన బాణసంచా విక్రయ అనుమతి కలిగిన దుకాణ దారులు మాత్రమే టపాసులు విక్రాయించాలని మిగతా వారు ఎవరు అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రఘునాథ్ తెలిపారు. దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాలను సాధ్యమైనంత వరకు కాలుష్య రహిత టపాసులు కాల్చాలని సూచించారు. అందరూ ఆనందంగా ముందు జాగ్రత్త చర్యల్లో ఉంటూ ప్రశాంత వాతావరణంలో దీపాలు పండుగ జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కమిషనర్‌కు సత్కారం

ప్రజాశక్తి-కావలి

ప్రధాన మంత్రి స్వనిధి లోన్స్ ఇప్పించడంలో బెస్ట్ పెరఫార్మెన్స్ అవార్డును రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ద్వారా పొందిన కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌ను కావలి పట్టణ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్ అభినందించారు. బుధవారం కావలి పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్‌కు శాలువా కప్పి, అభినందనలు తెలియజేశారు. అనంతరం బషీర్ మాట్లాడుతూ శ్రావణ్ కుమార్‌కు వచ్చిన అవార్డు పట్టణంలోని మిగతా అన్నీ శాఖల అధికారులకు స్ఫూర్తిని, ప్రేరణను కలిగిస్తుందనడంలో సందేహం లేదన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్‌ను అభినందించిన శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

బచ్చా భాయ్ సేవలు చిరస్మరణీయం

- వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని ఖజానగర్‌కు చెందిన టిడిపి నాయకుడు బచ్చా భాయ్ సేవలు చిరస్మరణీయమని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం బచ్చాభాయ్ సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం జరిగిన ఎన్నికల సమయంలో టిడిపి విజయానికి బచ్చా భాయ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల అభ్యర్థిగా తమను ప్రకటించిన నాటి నుంచి ఎన్నికలు పూర్తయ్యేంత వరకూ తమ వెంటే ఉంటూ అనుక్షణం తమ విజయానికి కారణమైన వ్యక్తి అని ఆమె తెలిపారు. అలాంటి వ్యక్తి బాహ్యంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన సేవలు ఆయన చేసిన మంచి పని ఎప్పటికీ మన మధ్య చిరస్థాయిగా నిలబడి ఉంటాయని గుర్తు చేశారు. ఆ కుటుంబానికి రాజకీయంగాను ఆర్థికంగానూ తాము సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా బచ్చాభాయ్ ముస్లిం సోదరుల అభివృద్ధికి ఎప్పుడూ తపనపడేవాడని తమ ప్రాంతంలో మసీదు ఏర్పాటుతోపాటు షాదీమంజిల్ నిర్మాణ పనులు సగంలో ఆగి ఉందని నిర్మాణానికి కూడా తనను సహాయం చేయమని అడిగేవాడని తెలిపారు. ఆయన కోరిక మేరకు త్వరలోనే షాదీ మంజిల్‌ను పూర్తి చేసి బచ్చాభాయ్ షాదీ మంజిల్‌గా నామకరణ చేస్తామని వాగ్దానం చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి నాయకులు వెంకటేశ్వర్ల రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మండల, అర్బన్ కన్వీనర్లు హరికృష్ణ, శేషయ్య, శివరామ కృష్ణారెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు, బచ్చాభాయ్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

2న మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి వేడుకలను నవంబర్ 2వ తేదీ ఆత్మకూరు, మర్రిపాడులలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, మేకపాటి అభిమానులు హాజరు కావాలని ఆత్మకూరు పట్టణ వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరులోని క్యాంప్ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్రిపాడులోని బ్రాహ్మణ పల్లిలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జయంతి కార్యక్రమాలు నవంబర్ 2న ఉదయం 10 గంటల నుండి జరుగుతాయని తెలిపారు. ఆత్మకూరులో పట్టణ వైసిపి ఆధ్వర్యంలో బస్టాండ్‌లోని మేకపాటి గౌతమ్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం, అనంతరం పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

సస్యరక్షణ యాజమాన్య పద్ధతులపై బండగానిపల్లి, జి చెరువుపల్లి రైతులకు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ బండగానిపల్లి, జి.చెరువుపల్లి రైతులు వేసిన పసుపు, వరిలో సస్యరక్షణ చర్యలు యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. అనంతరం పసుపులో ఆకుమచ్చ తెగులకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సలహాలు సూచనలు చేశారు. అలాగే పసుపును నాటే ముందు దుంప కుళ్ళు రాకుండా ఉండడానికి ట్రైకోడెర్మా వీడేను ఎరువుతో కలిపి తప్పనిసరిగా ఇవ్వాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆంజనేయులు నాయక్

ప్రజాశక్తి-అనంతసాగరం :

మండలంలోని బొమ్మవరం, చిలకలమర్రి గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చిలకలమర్రి గ్రామసర్పంచ్ కటారి నారాయణమ్మ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిశ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వివిధ పైర్లలో వచ్చే పురుగులు, తెగుళ్ల గురించి అవగాహన కల్పించారు. నత్రజని ఎరువులు అధికంగా వాడడం వల్ల పురుగులు తెగుళ్ల ఉధృతి పెరుగుతుందని కాబట్టి సరైన మోతాదులో ఎరువులు వాడటం వల్ల నేల, ప్రకృతి సంరక్షించిన వారమవుతామని తద్వారా ఆరోగ్యవంతమైన పంట దిగుబడిని పొందవచ్చన్నారు. వరిలో విత్తన శుద్ధి కోసం కిలో విత్తనానికి 10 గ్రాముల వంతున సూడోమోనాస్ కలిపి పోసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గుడిగుంట సర్పంచ్ ముప్పాళ్ళ నరసింహారాజు, ఎంపిటిసి పాములూరు వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు పార్వతి, మల్లెం కొండయ్య, శివారెడ్డి, సుబ్బయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

టిడిపి జీవితకాల సభ్యత్వం

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యత్వాన్ని మహిళా నాయకురాలు సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి బుధవారం తీసుకున్నారు. రూ.లక్ష చెల్లించి సభ్యత్వాన్ని ఆమె పొందారు. కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా ఆమె సభ్యత్వ కార్డును అందుకున్నారు. జీవితకాల సభ్యత్వాన్ని స్వీకరించినందుకు ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి ఆమెను అభినందించారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 99 of 2017, O.S.NO: 70 OF 2015

Padi Obaiah .... Petitioner / Plaintiff

Vs

Varadabandi Ramakrishna Reddy S/o Sidda Reddy, Chaganam Village, Sydapuram Mandal, SPSR Nellore District. .... Respondent / Defendant

పై నెంబరులోని పిటిషనర్ తన ప్రోనోటు బాకీ రాబట్టు కొనుటకు గాను దావా దాఖలు చేసి పై దావాను రీఓపెన్ చేయుటకు మీ నోటీసుకు గాను తేది 13-11-2024న వాయిదా వేసియున్నారు. కావున పై పిటిషను విషయమై మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతముగా కానీ లేదా న్యాయవాది ద్వారాకానీ హాజరై తెలుపుకోవలసినది. లేని యెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియచేయడమైనది.

ఇట్లు
వై. అరవింద్,
వాది తరపున న్యాయవాది, గూడూరు.

BEFORE THE SPECIAL JUDGE-II COURT OF SMALL CAUSES, CHENNAI.

MCOP.No. 2584 of 2024

Minor Dhileep, **... Petitioner**

-Vs-

1)M.Ranjith Kumar
2)The New India Assurance Company Limited,
3) Moddu Subrahmanyam,
4) United India Insurance Company Limited,

...Respondents

To
Moddu Subrahmanyam,
S/o. Venkaiah,
NTR Colony, Peddapadugupadu,
Kovur, SPSR, Nellore District – 524 137.

Take notice the Petitioners, herein filed Petition for compensation and the matter is posted on 20-11-2024 for your Appearance before the Hon'ble Special Judge -II, Court of Small Causes, Chennai at about 10.30 a.m. kindly enter your Appearance otherwise the matter will be heard in your absence.

M/s M.Malar,
F.Terry Chella Raja,
Counsel for Petitioner.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు నివాసి **వల్లూరి వసంతలక్ష్మి,** భర్త **కోటేశ్వరరావు**కు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి. **డాక్యుమెంట్ 698/2012 నెంబర్** గల స్థిరాస్తికి సంబంధించిన మొత్తం 11 పేజీలలో 8వ పేజీ నుండి 11వ పేజీ వరకు ఉన్న ఒరిజినల్ దస్తావేజులు జెరాక్స్ కోసం తీసుకెళ్తుండగా పోయినవి. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
వల్లూరి వసంతలక్ష్మి, భర్త కోటేశ్వరరావు,
న్యాయవాది, 22వ వార్డు, సాయినగర్,
కందుకూరు, ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా.
సెల్ నెం: **8247777483.**

నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No. 55 of 2023

రాపూరు కొండయ్య - అప్పిలెంట్

Vs

1. బడి ప్రమీలమ్మ
2. రాపూరు మాలకొండారెడ్డి
3. రాపూరు మారుతి ప్రసాద్ రెడ్డి
4. **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** రెప్రజెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్, బార్‌కాస్, నెల్లూరు. - రెస్పాండెంట్స్

నోటీసు టు 3వ రెస్పాండెంట్

రాపూరు మారుతి ప్రసాద్ రెడ్డి,
తండ్రి **మాలకొండారెడ్డి,**
సిద్దీపురం గ్రామం, సంగం మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున అప్పిలెంట్ నెల్లూరు 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు **O.S.No.780/ 2014** అను దావాలో **తే30-01-2023**దిన ఇచ్చిన తీర్పుపై పై తెలిపిన కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో 3వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే06-11-2024**ది కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.వి.శ్రీనివాసరావు, బి.కాం. బి.ఎల్.,
అప్పిలెంట్ తరపున న్యాయవాది, నెల్లూరు.

కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-విడవలూరు:35 సంవత్సరాలు పైబడిన మహిళలు బుధవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చౌక చర్ల, వావిళ్ల, దంపూరు, ఊటుకూరు, రామతీర్థం తదితర గ్రామాల వారు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెముకుల శ్రీనివాసులు యాదవ్, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కృష్ణ చైతన్య, సత్యం రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నైపుణ్య గణనపై శిక్షణ

ప్రజాశక్తి-వింజమూరు:స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ కె.శ్రీ వాసులు రెడ్డి నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15-59 సంవత్సరాల మధ్య ఉన్న వారి డేటా సేకరించాలన్నారు. నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి సరైన ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందించామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొలం హద్దు వివాదంలో ఘర్షణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: పొలం హద్దు వివాదంలో ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. బాధితుడు పోలీసు లకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన పెమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి తన పొలాన్ని తమ్మిరెడ్డి సుబ్రహ్మణ్యం అనే రైతుకు విక్రయించాడు. శ్రీనివాసుల రెడ్డి మరో రైతు పొలానికి చెందిన సర్వే నంబర్‌తో మోసం చేసి సుబ్రహ్మణ్యంకు విక్రయించాడు. ఈ నేపథ్యంలో పొలం వద్దకు వచ్చిన సుబ్రహ్మణ్యంపై శ్రీనివాసులు రెడ్డి, వెంకటరమణా రెడ్డిలు దాడి చేశారు. దాడిలో గాయపడి న సుబ్రహ్మణ్యం చికిత్స కోసం కుటుంబ సభ్యులు హా స్పిటల్ కు తరలించారు. తనపై జరిగిన దాడి గురించి సుబ్రహ్మణ్యం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సన్మానిస్తున్న దృశ్యం

వెలుగు సిబ్బందికి సన్మానం.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బదిలీపై వెళ్లిన వెలుగు సిబ్బందికి పొదుపు సంఘాల సభ్యులు, విఒఎలు బుధవారం సన్మానం చేశారు. బుచ్చిరెడ్డిపాలెంలోని వెలుగు కార్యాలయంలో బదిలీపై వెళ్లిన ఎపిఎం లలిత, సీసీలు సుకుమార్, ఉమకు పొదుపు సంఘాల సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీఎం లలిత మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం పట్టణం వెలుగు ఆఫీస్‌లో 5 సంవత్సరాలు విధులు నిర్వహించాను. ఇక్కడ సిబ్బంది ఎంతగానో సహకరించి ప్రోత్సహించారు. నూతనంగా వచ్చిన సిబ్బందితో అలాగే ఉంటారని భావిస్తున్నానన్నారు. గత ప్రభుత్వ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు ఎంతగానో సహకరించారు. మండలంలోని క్లస్టర్లు విధుల పట్ల శ్రద్ధ వహించాలని పొదుపు మహిళలకు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే రుణాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రస్తుత ఏపిఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వేషధారణలో విద్యార్థులు

అదాని వరల్డ్ స్కూల్లో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ పాఠశాలలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటి విలువలను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా విద్యార్థులలో అలవాట్లు మారి వారి వృద్ధికి సమాజాభివృద్ధికి దోహద పడుతాయని తెలిపారు. ఈ సందర్భంగా దీపాలను వెలిగించి సాంస్కృతిక కార్యక్రమం ప్రారం భిం చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అదాని ఫౌండేషన్ చీఫ్ అకాడమిక్ ఆఫీసర్ పాల్గొన్నారు. విద్యార్థులకు దీపావళి విశేషాలు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు నాలుగవ తరగతి మిథిన్ శ్రీనివాస్, ఎనిమిదవ తరగతి దేవవర్షి ణి, కూచిపూడి భరతనాట్య నత్యాలతో అలరించారు. ఏడవ తరగతి విద్యార్థులు నరకాసుర వధను నాటక రూపంలో ప్రదర్శించారు. నాల్గవ తరగతి విద్యార్థులు హ్యాపీ దివాళీ అంటూ గ్రూప్ డాన్స్ తో అలరించారు. దీ పావళి పండుగ సందర్భంగా పోటీలను నిత్యహించారు. గ్రీటింగ్ కార్డు తయారీ తోరణాల తయారీ, ఆకాశ దీపాలను వెలిగించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ వరలక్ష్మి నరకాసుర చరిత్ర గు రించి తెలియజేశారు. కార్య క్రమంలో అకాడమిక్ హెడ్ రాబిన్, కో-ఆర్డినేటర్స్ ఉష, దేవకీ సుమన్ పాల్గొ న్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు మండలంలోని సౌత్ ఆములూరు ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధ వారం ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా మాట్లాడుతూ కులమతాలకతీ తంగా దీపావళి పండుగను జరుపుకుం టారని పేర్కొన్నారు. దీపావళి పండుగ విశిష్టతను తెలిపారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ సంతో షంగా దీపావళి పండుగను జరుపు కోవాలని విద్యార్థు లకు ప్రధానోపాధ్య యులు సూచించారు. ఉపాధ్యాయుల సహాయంతో పాఠశాల విద్యార్థులు వేసిన దీపావళి రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు కె.హెప్సీ, విద్యుల్లత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం నాలుగు రోజులుగా నివేశించేందుకు ఇల్లు లేక పలుచోట్ల తల దాచుకుంటున్న పందుల పెంపకం దారుల సమస్యలను తీరుస్తానని బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.స్థానిక గాంధీ నగర్‌లో నివాసముంటున్న పందుల పెంపకం దారులను కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వేరే చోట్లకు పం పారు. అక్కడివారు కూడా వారిని అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డెక్కారు. ఈ క్రమంలో నాలుగు రోజుల నుంచి పలచోట్ల తల దాచుకోగా బుధవారం కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పందుల పెంపకం దారులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఐసిడిఎస్ భవనంలో ఉంటున్న వారిలో లుదియా అనే ఓ మహిళ గర్భిణీ. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆమెను పరామర్శించి పండ్లను అందజేసి ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం బాధితులతో మాట్లాడుతూ మీ అందరి సమస్యలు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రారంభానికి నోచని సచివాలయ బిల్డింగ్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ఎస్ పేట గ్రామపంచాయతీ కి సంబంధించి గత ప్రభుత్వం రెండు సచివాలయాలు ఏర్పాటు చేసింది. అందులో బిట్ వన్ సచివాలయ కార్యాలయం మాత్రమే ఓపెనింగ్ చేసి అక్కడ ప్రభుత్వ కార్యకలాపాలు చేపట్టడం జరుగుతుంది. బిట్ టుకు సంబంధించి మజార గ్రామమైన చందలూరుపాడు, ఏఎస్ పేట లోని బీసీ కాలనీ సంబంధించిన ఏరియాకు సంబంధించిన సచివాలయం ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ బిల్డింగ్ సుమారు 40 లక్షల రూపాయలతో, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్, సచివాలయ ఆఫీసు తదితర ఆఫీసులకు సంబంధించి, స ంబంధి ,ంచి గత ప్రభుత్వ వైఎస్సీపీ నాయకులు నిర్మించడం జరిగింది.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బిల్డింగు ప్రారంభానికి నోచుకలేదు. త్వరగా ఆ బిల్డింగ్ ప్రారంభించి ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇరువురికి న్యాయం అందేలా చేస్తా

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:నగర పంచాయతీలో ఉంటున్న పందుల పెంపకం దారులు మరియు మంగళ కట్ట, పెద్దూరు కాలనీల నివాసాల ప్రజల ఇరువురికి న్యాయం చేస్తామని కోరూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఈ మేరకు రెండు గ్రూపుల వారితో బుధవారం ఆమె మాట్లాడారు. గత కొంతకాలంగా పందుల పెంపకం దారులు బుచ్చిరెడ్డిపాలెంలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసుకొని నివాస స్థలాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. వాటిని స్వాధీనం పరుచుకునే లో భాగంగా పందుల పెంపకం దారులను వారికి కేటాయించిన జగనన్న కాలనీలోకి వెళ్లాలని అధికారులు ఆదేశించారని తెలిపారు. పందుల పెంపకం దారులతో తమకు ప్రాణహాని ఉంటుందని మంగళ కట్ట, పెద్దూరు కాలనీలకు చెందిన వాసులు వారు వస్తే ఉండలేమని వాపోయినట్లు తెలిపారు. ఇరుపక్షాలకు న్యాయం చేసే పనిలో ఉన్నామని ఓపిక పట్టాలని ఆమె కోరారు. సమాజంలో వాళ్లు మను షులేనని వాళ్ళని అలా తయారు చేసింది వారి అవసరాల నిమిత్తం నాయకు లేనని ఆమె వెల్లడించారు. ఏ ఒక్కరు నష్టపోకుండా త్వరలోనే ఇరుపక్షాల వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఎట్టకేలకు పోతిరెడ్డిపాలెం రోడ్డుకు మోక్షం

ప్రజాశక్తి-కోవూరు :మండల పరిధిలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో బుధవారం గ్రామాభివృద్ధి దాత టిడిపి సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో వారాధి సెంటర్ నుంచి గంగవరం కాలువ వరకు రోడ్డుకు శ్రీకారం చుట్టారు. ఐదేళ్ళ నుంచి గ్రామప్రజలు రాక పోకలకు అంత రాయం ఏర్పడింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షధ్వానాల మధ్య సంబరాలు జరుపుకున్నారు.రోడ్డు నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి, తిరుమూరు అశోక్ రెడ్డి దంపతులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హైటెక్ ఫార్మా అధినేత ఎన్వి రెడ్డి, ఎంపిటిసి నాగరాజు, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణ ప్రసాద్, జి.వి. నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్, పొంగూరు సుబ్బారెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను అదాని కృష్ణపట్నం పోర్టు సిఈఒ జగదీష్ పటేల్ బుధవారం అభినందించారు. కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడల్లోని వివిధ విభాగాల్లో శిక్షణిస్తారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన వి ద్యార్థులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం పోర్ట్ లో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటే ల్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా అదాని ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అందువలన విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తన వంతు కృషి అందిస్తానని తెలిపారు. అనంతరం క్రీడల్లో వివిధ విభాగాల్లో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై మంచి పేరు సాధించాలని సూచించారు. బాలికలు క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ ఆడేందుకు శిక్షణ ద్వారా అదానీ ఫౌండేషన్ కృషి చేస్తుండడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కృష్ణపట్నం హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రికెట్, వాలీ బాల్,అథ్లెటిక్ జట్టులో ఆడేందుకు ఎంపికైన వారు త్వరలో రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక ప్రక్రియలో పాల్గొంటారని ఉపాధ్యా యులు వివరించారు.కృష్ణపట్నం ఉన్నత పాఠశాల పీడీ అరుణ కుమారి, వి ద్యార్థులకు క్రికెట్ ఇతర క్రీడల కోచింగ్‌ను అందించారు. కార్యక్రమంలో ఆదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, డాక్టర్ రమేష్ బాబు, వి.ఉమ, అరుణ కు మారి, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు తప్పనిసరి

ప్రజాశక్తి-విడవలూరు: రైతులు డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య తెలిపారు. బుధవారం మండలంలో బిపిటి 52 04 వరి రకం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 10 లోపల నారుమడులు పోసు కోవాలి. పి.ఆర్.ఐ.ఆర్ 1504 8 రకం విత్తనాలు నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వరకు నారుమడులు పోసు కోవాలి. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.